నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 13 జూలై 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





### ఐఏబి ఆమోదంతో 14నకెసి కెనాల్‌కు

# సాగునీరు

**ముందస్తుగా నీటి విడుదల - ఆయకట్టు రైతులు హర్షం**




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కుందూనదిపై నిర్మించిన రాజోలి ఆనకట్ట వద్ద నుండి  కెసి కెనాల్ ప్రధాన కాలువ చాపాడు చానల్‌కు సాగునీరు విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది జిల్లా కేంద్రమైన నంద్యాలలోని కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జరిగిన ఇరిగేషన్ అడ్వైజర్ బోర్డు(ఐఏబి) సమావేశం లో కెసికెనాల్ కు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకున్నారు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజ నార్దన్ రెడ్డి రాష్ట్ర, న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండిఫరుక్ ,కలెక్టర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కాలువల పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సాగునీటి సంఘాల అధ్యక్షులు ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు పైతట్టు ప్రాంతాల నుంచి శ్రీశైలం రిజర్వాయర్ కు ఎక్కువగా వరద నీరు చేరడంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల చేయడంతో అనుకున్న సమయానికి ముందుగాకెసి కాలువలకు సాగునీటికిమార్గంసుగమయింది ఇప్పటికే రాజోలి ఆనకట్ట నుండి కుందూ నది పరవళ్ళు తొక్కుతోందిఆదివారం నుంచి కాలువలకు సాగునీటిని విడుదల చేసుకోవచ్చునని (ఐఏబి) లో తీర్మానించినట్లు సమాచారం కాలువలకు ఈ నీటి విడుదల ఖరీఫ్ పంటకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది రెండో పైరుకుఅప్పటి పరిస్థితులనుబట్టిసాగునీరు విడుదలపై మళ్లీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు ముందస్తుగా జూలై నెలలోనే కెసి కాలువలకు సాగునీరు విడుదల కానుండడంతో రైతులకు ఉపయకరంగా మారనుందినంద్యాలలో జరిగిన ఐఏబి సమావేశంలోకెసి ప్రాజెక్టు వైస్ చైర్మన్ గురువిరెడ్డి కెసీకెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి తోపాటు సాగునీటి  సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు రాజోలి ఆనకట్ట నుండిఈనెల 14న సోమవారం రెండుకెసి కాలువలకు సాగునీరు విడుదల చేస్తారు ఎమ్మెల్యేలు, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు సాగునీటి సంఘాల అధ్యక్షులు అధికారులతో కలిసి రాజోలి ఆనకట్ట వద్ద ఇరువైపులా ఉన్న క్రస్ట్ గేట్లను ఎత్తి సాగునీటిని కాలువలకు విడుదల చేస్తారు. ప్రధాన కెసికెనాల్ చాపాడు ఛానల్ పరిధిలోని ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం కడపనియోజకవర్గాల్లో81,232 వేల ఎకరాలకు ఈ కాలువల ద్వారా సాగునీరు అందుతుంది ఈ ప్రాంతంలో వర్షాలు లేనప్పటికీ అనుకున్న సమయానికి ముందుగా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకో వడంతో కెసీ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు  ఆయకట్టు రైతులు ఖరీఫ్ పంటలు సాగు మొదలు పెట్టుకోవచ్చు నని ఇరిగే షన్ అధికారులు భరోసా ఇస్తున్నారు.




## నిధులు రాక

# నీరసం!

- అత్యవసరంగా వినియోగించుకునేందుకు పీహెచ్‌సీల్లో చిల్లిగవ్వలేని దుస్థితి
- ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా విడుదల కాని హెచ్‌డీఎస్
- రూ.5కోట్లకు పైగా పెండింగ్?

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

ప్రభుత్వ వైద్య శాలలు అత్యవసరంగా వినియోగించుకొనే నిధులు లేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు రూపాయి కూడా మంజూరు కాక దీనావస్థలో ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచినా వాటి మంజూరుపై అతీగతీ లేదు. ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య మిగతా 2పేజీలో

### నిబంధనలు పాటిస్తే...

# ప్రమాదాలు దూరం



2లో

### ఫోక్సో కేసులో ...

# యువకుడు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళి నాయక్**

**హైకోర్టు తీర్పుపై అప్పీలుకు వెళ్తాం**



2లో

### జాతీయ రహదారిలో

# రోడ్డు ప్రమాదం



8లో

# ఫోక్సో కేసులో యువకుడు అరెస్ట్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ పరిధిలోని చింతల మడుగుపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ వివరాలు వెల్లడించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న ఫక్కీర్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ సుమయ్య అనే మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ముద్దాయి మడక బాబు ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు వివరించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 7న బాలిక సుమయ్య అదృశ్యమైన విషయంపై తలిదండ్రులు వేంపల్లె పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాలిక బంధువులు, గ్రామస్తులు గుంపులుగా తరలిరావడంతో పోలీస్ స్టేషన్ పై దాడి చేశారు. ఈ ఘటనలో బాలిక ఆచూకి లభించిన తర్వాత విచారణలో సుమయ్య, మడక బాబు ఇద్దరూ ప్రేమించుకుంటున్నారనే విషయం తెలిసింది. వీరిద్దరి మధ్య గత మూడేళ్లుగా శారీరక సంబంధం సాగుతుంది. ఇద్దరూ ఇష్టపూర్వకంగా కలిసినప్పటికీ మైనర్ బాలిక కావ డంతో ఫోక్సో కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ మురళి నాయక్ అన్నారు.

**హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్తాం..**

పోలిస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటనలో...కిటికీ అద్దాలు, వాకిళ్లు, కుర్చీలు పగలగొట్టి పోలిసులపై దాడి చేసిన కేసులో 11 మందితో పాటు సుమారు 150 కి పైగా కేసులు నమోదు చేశామని డిఎస్పీ మురళి నాయక్ అన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో సంబంధిత 109 సెక్షన్ వర్తించదని, ముద్దాయిలందరికీ 41ఏ కింద నోటీ సులు ఇచ్చి సిసి పుటేజ్ ప్రకారం ముద్దాయిలను గుర్తించి చర్యలు తీసుకో వాలని సూచించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు చర్యలు తీసుకుంటామని, లీగల్ ఒపీనియన్ తీసుకుని, అప్పీల్ కు వెళ్తామన్నారు. కొందరి అదృశ్య శక్తుల వల్లే ఈ ఘటన జరిగినట్లు తెలిసిందని, ఎవరిని ఉపేక్షించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ టి.నరసింహులు, ఎస్సై రంగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన శనివార వ్రత పూజా కార్యక్రమాలు



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటరమణ ని ఆలయంలో శనివారం నుండి మొదటి రోజు సప్త శనివార వ్రత పూజా కార్యక్రమాలు సంప్రదా యంగా ప్రారంభం అయినవని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా గణపతి పూజ పుణ్యావచనం శ్రీవారికి పంచా మృతాభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారలు ఆలయ ప్రధాన అర్చకులు శర్మ మరియు జంగంపల్లి ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు పవన్ కుమారులు వివిధ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఈ శనివార వ్రత పూజా కార్యక్రమాలు 5 శనివారాల వరకు భక్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని పై పూజా కార్యక్ర మాలను తిలకించేందుకు సింహాద్రిపురం గ్రామంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని, కావున ఈ ఐదు శనివారాలను భక్తులు పూజా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పూజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో ఆలయ వివాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

## కడప ట్రాఫిక్ సిఐ జావిద్

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని కడప ట్రాఫిక్ సిఐ జావిద్ సూచించారు, కడప నగరంలో శనివారం సంధ్యా సర్కిల్,వన్ టౌన్ సర్కిల్, ఎర్రముక్కపల్లి సర్కిల్ లలో ట్రాఫిక్ నిబంధ నలపై తమ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు, పాదా చారులకు తదితరులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా చూసుకోవాలని తల్లిదండ్రుల ఆశలని, ఆశయాలని నెరవేర్చేలా మీ వంతు కృషిచేసి విజయం సాధించాలని ఆకాంక్షిం చారు, దేశ భవిష్యత్తు విద్యార్థులపై యువతపై ఆధారపడి ఉంటుందని విషయాన్ని గుర్తుంచు కొని నడుచుకోవాలని సీఐ జావిద్ వారికి తెలిపారు, అనంతరము శ్రీహరి డిగ్రీ కాలేజీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు రోడ్డు ప్రమాదా లపై అవగాహన కల్పించారు, విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారికి సూచించారు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని వారికి తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సినీ హీరో సంపూర్ణేష్ బాబు దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 8వ తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామివారినీ దర్శించుకుని వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారిని సన్మానించారు.

# నిధులు లేక నీరసం!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాల్లో అత్యవసరంగా వినియోగించుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ **(హెచ్‌డీఎస్)** కింద ఏటా నిధులు మంజూరు చేస్తోంది. అ నిధుల ద్వారా ఆయా వైద్యశాలల్లో అత్యవసర మందులు కొనుగోలు తో పాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తారు. ప్రస్తుత సంవత్సరానికి జిల్లాకు రూ.5 కోట్లకుపైగా రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రూ.24లక్షలు మాత్ర మే జిల్లాకు నిధులు అందినట్లు తెలుస్తోంది. కొన్ని ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యాధి కారులు త్వరలో నిధులు మంజూరు అవుతాయనే ఉద్దేశ్యంతో ముందుగానే మా నవతా దృక్పథంతో అత్యవసర మందులు కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ఆ నిధుల మంజూరు కోసం ఇటీవల మరోసారి ప్రతిపాదనలు కోరినట్లు సమాచా రం. జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపినా నిధులు ఇంకా మంజూరు కాలేదు. ఇదిలా ఉండగా **నేషనల్** హెల్త్ మిషన్ కింద నిధులు మంజూరయినట్లు తెలు స్తోంది. ఈ నిధులను మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఈ నిధులను గర్భిణులకు భోజనాలు, ఫ్యామిలీ ప్లానింగ్ సర్జరీలు, చిన్న పిల్లలకు వినియోగించేందుకు ఆయా వైద్యశాలకు కేటా యించారు. అయి తే ప్రధానమైన హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధులు మంజూరు కాకపోవడం తో ప్రభుత్వ వైద్యశాలల్లో చిల్లిగవ్వ లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని వైద్యా ధికారులు కోరుతున్నారు.

**నిధులు వస్తే కేటాయింపు ఇలా...**

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులను హాస్పటల్స్ వారీగా కేటాయిస్తారు. జిల్లాలో ఏరియా హాస్పటల్‌కి ఐదు లక్షల రూపాయల చొప్పున కేటాయించాల్సి ఉంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఎంసీహెచ్ ఆస్పత్రులకు ఒక్కొక్కదానికి ఏడాదికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక్కొక్క దానికి రూ.1.75 లక్షలు కేటాయిస్తారు. ఈ నిధుల ద్వారా ఆయా వైద్యశాలల్లో అత్యవసర మైన మందుల కొనుగోలుతో పాటు ఆయా వైద్య శాలల అభివృద్ధికి కోసం వినియోగిస్తారు. ఉమ్మడి కడప జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 51, ఆరోగ్య ఉపకేంద్రాలు 645, 24/7 కేంద్రాలు 51, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రాలు 3, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వైద్యశాలలు 7, జిల్లా ఆసుపత్రులు 2, ప్రాంతీయ వైద్యశాల 1, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 30 పని చేస్తున్నాయి. వీటిలో చాలా చోట్ల అత్యవసర మందులు అందుబాటులో లేవు. అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఫలితంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కార్మికులను తొలగిస్తే ప్రభుత్వం పతనం తప్పదు : ఏఐటీయూసీ



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై నరసయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్ భాష, సిపిఐ మండల కార్యదర్శి సునీల్ లు మాట్లాడుతూ భోజన కార్మికులు గత 20 సంవత్సరాల నుండి 500 రూపాయల వేతనం నుండి 3000 రూపాయలు తీసుకున్న తరుణంలో కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కార్మికులపై కక్షపూరితమైన చర్యలుగా కార్మికుల తొలగించాలని సిగ్గుచేటు అన్నారు. అలాగే ఇన్ని సంవత్సరాల నుండి కుటుంబాలు పోషించలేని స్థితి నుండి పనిచేసిన కార్మికులు ఈరోజు నిర్ధాక్షణంగా మీరు చేసినన్ని రోజులు సాలు చాలు మా ప్రభుత్వం వచ్చింది మీరు సాలించుకోండి అని కొంతమంది రాజకీయ నాయకులు మాట్లాడిన మాటలు సరైన పద్ధతి కాదని వారన్నారు, స్కూలు ఆయాలుగా వాచ్మెన్ గా ఆరు నెలలుగా పెండింగ్ వేతనాలు ఉంటే ఈరోజు కుటుంబాలు జీవన పోరాటం చేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు వాచ్మెన్లు 6000 డబ్బులు ఇచ్చి 24 గంటలు పనిచేయాలని పాలక ప్రభుత్వాలు చేయించడం సరైన పద్ధతి కాదని ఈ విధంగా కార్మికులను మనోభావాలపై దెబ్బతిని సావాలో బతకాలో అన్న రీతిలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ కిచెన్ పేరుతో కార్మికులందరినీ ఒకేసారి తొలగించి వారికి అనుకూలమైన వారిని నియమించాలనుకుని చూస్తున్నాడు ఎంతవరకు సబబు అన్నారు ఈ విధంగా జరిగితే రేపు పంచాయతీ నుండి ప్రతి ఎలక్షన్లలో ఈ కార్మికులే మీ పతనానికి నాంది పలుకుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య కళావతి వీరయ్య ,రమాదేవి ,విజయమ్మ ,బీబీ ఫాతిమా ,లక్ష్మీ, పద్మ , వెంకటమ్మ , సుబ్బయ్య , ఆదిలక్ష్మి, జయమ్మ, అధిక సంఖ్యలో మండల నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేయండి

## ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ రామలింగారెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** విద్యుత్ అంతరాయం సమస్యలు,కొత్త కనెక్షన్,మీటర్ మార్పులతోపాటు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామాల కు సంబందించిన లైన్ మెన్లు,జూనియర్ లైన్ మెన్ల నెంబర్లను సంప్రదించవచ్చునని విద్యుత్ శాఖ ఏఈ రామలింగారెడ్డి ఒక ప్రకటలో తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేం దుకు అనునిత్యం మా సిబ్బంది అందుబాటు లో ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడైనా సమస్య వచ్చిన వెంట నే గ్రామ ప్రజలు ఆ గ్రామంలో పనిచేయు చున్న మేము తెలిపిన ఫోన్ నంబర్ల ప్రకారం సంప్రదించి సమస్యలను సులువుగా పరిష్క రించుకోవాలన్నారు.కావున ఆయా గ్రామాల లో పనిచేస్తున్న లైన్మెన్,లైన్ ఇన్స్పెక్టర్, జెఎల్ఎం నెంబర్లని తెలియజేస్తున్నామన్నారు. చెన్నూరు టౌన్,బుడ్డాయపల్లి గ్రామానికి సంబంధించి చెన్నూరు సబ్ స్టేషన్ 9490615140 లేదా విద్యుత్ సిబ్బంది లైన్మెన్ ప్రేమ్ చంద్ 9154788585, జేఎల్ఎం చైతన్యకుమార్ రెడ్డి, 9154821780, జేఎల్ఎం మనోహర్ 7382451089, జేఎల్ఎం వేణు 7780223897, జేఎల్ఎం రవీంద్రారెడ్డి 9154788578 నంబర్లను సంప్రదించాలని అలాగే కొండపేట,కనపర్తి బలసింగాయపల్లి గ్రామాలకు సంబంధించి కనపర్తి సబ్ స్టేషన్ నెంబర్ కి 9490615141 చేయండి లేదా విద్యుత్ సిబ్బంది లైన్ మెన్ మల్లారెడ్డి 9154788586, లైన్ ఇన్స్పెక్టర్ రవీంద్రారెడ్డి 9154788578 నంబర్లను సంప్రదించాలని అలాగే రామనపల్లి, రాచనాయిపల్లి, ముండ్ల పల్లి, చిన్నమాచుపల్లి గ్రామాలకు సంబం ధించి చెన్నూర్ సబ్ స్టేషన్ 9490615140 లేదా విద్యుత్ సిబ్బందికి జేఎల్ఎం ఆది 8247500692,లైన్ మెన్ దొరబాబు 9502545881 నంబర్లను సంప్రదించాలని అలాగే ఉప్పరపల్లి నరసారెడ్డి పల్లి గ్రామాలకు సంబంధించి జేఎల్ఎం రామకృష్ణ 9154821782, కొక్కరాయపల్లి, శివాలపల్లి, గోపవరం,నర్సారెడ్డి పల్లి గ్రామాలకు జేఎల్ఎం ఉమా సునీల్ 9160157109 లేదా చెన్నూరు సబ్టేషన్ 9490615140 కు ఫోన్ చేయాలి. సాటిలైట్ సిటీ,రుద్ర భారతి పేట,శేషయ్యగారి పల్లెకు సంబంధించి శాటి లైట్ సిటీ సబ్ స్టేషన్ 9490612062 గాని జేఎల్ఎం వెంకట శివ 9014033563, లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి 9154788580, నంబర్లను సంప్రదించాలని ఆలంఖాన్ పల్లి,దండు,ఫ్రెండ్స్ కాలనీ పూలోన్ పల్లి గ్రామాలకు సంబంధించి శాటిలైట్ సిటీ సబ్ స్టేషన్ 9490612062 గాని ఏఎల్ఎం రమణయ్య 9398753579,లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి 9154788580 నంబర్లను సంప్రదించాలని పాలెంపల్లి, రూకవారిపల్లి, బచ్చుంపల్లి గ్రామాలకు సంబంధించి సాయి పేట సబ్ స్టేషన్ నెంబర్ 9490615133 గాని లేదా జేఎల్ఎం ప్రవీణ్ 7032940836, లైన్ మెన్ దొరబాబు 9502545881,లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి 9154788580 నంబర్లను సంప్రదించాలని ఓబులంపల్లి,వాటర్ గండి,గుర్రంపాడు నజీర్ బేగ్ పల్లి గ్రామాలకు సంబంధించి పాతకడప సబ్ స్టేషన్ నెంబర్ 9490615143 కానీ జేఎల్ఎం పృథ్వీ 9494094519,లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి 9154788580 పైన తెలిపిన నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.పైన తెలిపిన నంబర్లలో స్పందించనిచో వెంటనే 9440811925 చెన్నూరు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈకి ఫోన్ చేసి విద్యుత్ సమస్యలకు పరిష్కారం పొందాలని తెలిపారు.

## నేడు కూడా విధ్యుత్ వసూలు కేంద్రము పనిచేస్తుంది

### డిఈఈ శ్రీకాంత్

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని మైదుకూరు , చాపాడు , దువ్వూరు , వనిపెంట & ఖాజీపేట సెక్షన్ లలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు అపరాధ రుసుము అనేది పడకూడదు అనే ఉద్దేశ్యంతో నేడు ఆదివారం కూడా విద్యుత్ కేంద్రము తెరిచి ఉండునని డిఈఈ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా డిఈఈ మాట్లాడుతూ ముందు మాదిరిగా ప్రతి చోట విద్యుత్ బిల్లుల వసూలు కౌంటర్లు తెరిచి ఉంటాయని అలాగే మండలాల పరిధిలోని గ్రామములలో కూడా విద్యుత్ సిబ్బంది విద్యుత్ వసూలు కొరకు హాజరు అవుతారన్నారు. కనుక ప్రజలు గమనించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆదివారం రోజు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

## లోపట్నూతలలో గుండెపోటుతో శ్రీనివాసులు మృతి



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో ని కొరకుటి శ్రీనివాసులు (48)అనే వ్యక్తి హార్ట్ ఎటాక్‌తో మృతి అతని భార్య పుష్ప, ఒక కొడుకు విష్ణు, సమాచారం. లోపట్నూతల గ్రామంలో చీరల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు వ్యాపారం సరిగ్గా లేక వారు ధర్మవరం చేరారు. భార్యది ధర్మవరం అక్కడ ఆమె మగ్గం నేస్తూ అక్కడ జీవనం సాగిస్తూ ఉండే వారు. శ్రీనివాసులు శనివారం ఉదయం 10:30 గంటలకు ధర్మ వరం నుండి లింగాలకు వచ్చి లోపట్నూతల క్రాస్ వద్ద దిగాడు లోపట్నూతల పోయేందుకు అక్కడ కూర్చొని ఉండగా అతనికి షుగర్ ఉండడంతో మధ్యాహ్నం సమయంలో 12 :15 నిమిషాల సమయంలో అతను ఒక్కసారిగా కుప్పకూలి పోయినట్టు తెలిపారు. సుగర్‌తో పాటు హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందినట్టు సమాచారం వారి బంధువులకు అతని భార్యకు సమాచారం తెలపగా శ్రీనివాసులు బాడీని తన సొంత గ్రామమైనలో పట్నూతల గ్రామానికి తీసుకొని వచ్చినట్టు వారి బంధువులు తెలిపారు. అతని భార్య పిల్లలు ఉన్నట్టుండి ఇలా జరగడంతో కన్నీటిపర్వం చెందారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### రికార్డులను క్షుణంగా పరిశీలన – సీఐ ఎస్ఐ



**వల్లూరు, మేజర్‌న్యూస్:** ఉన్నత స్థాయి పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం వల్లూరు గణేష్ పురం కడప తాడిపత్రి జాతీయ రహదారి పై కమలాపురం సిఐ రోషన్, ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ముమ్మరంగా వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత వాహనాలు, ద్విచక్ర వాహనాలు రికార్డులను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎర్రంపల్లి కావేరి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలంలో పలు గురాళ్లపల్లి గ్రామంలో ఉన్న హెూంగార్డు గాబ్రెల్ కుమార్తె కావేరి ఇంటర్మీడియట్లో 90 శాతంకు పైగా మార్కులు సాధించడంతో కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం,క్యాష్ రివార్డును అందు కున్నారు.ఎస్పీ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం పై హెూంగార్డు కుటుంబ సభ్యులు , ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నిరంతర కృషితోనే విజయం సాధ్యం

### రాజయోగిని శివలీల అక్కయ్య



**కడపటౌన్, మేజర్‌న్యూస్:** నిరంతర కృషితోనే మనం అనుకున్న విజయాన్ని సాధించవచ్చని విశాఖపట్నంకు చెందిన మోటివేషనల్ స్పీకర్ రాజయోగిని బ్రహ్మకుమారి శివలీల అక్కయ్య అన్నారు. శనివారం ఆంధ్ర – కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్‌ఛార్జ్ సీనియర్ రాజయోగిని బి.మబి.కె. గీత ఆధ్వర్యంలో కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రంలో “విజయం యొక్క రహస్యం” అనే అంశంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అక్కయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో “విజయం” అనేది వేర్వేరు విషయాలను సూచిస్తుందని తెలిపారు. దానిని సాధించడానికి వివిధ మార్గాలు ఉండవచ్చున్నారు. సాధారణంగా విజయానికి సంబంధిం చిన కొన్ని విషయాలు వివరించారు. విజయ సాధనకు స్పష్టమైన లక్ష్యం ఉం డాలన్నారు. నిరంతర కృషితో పాటు మన సామర్థ్యంపై నమ్మకం ఉంచాల న్నారు. సమయ పాలన పాటించాలని సానుకూల దృక్పథం కలిగి ఉండాల న్నారు. అందరిచేత రాజయోగ మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ప్రదీప్ అక్కయ్య, నందిని అక్కయ్య, ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం : ఆస్తి నష్టం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టీచర్స్ కాలనీ ప్రక్కన బొంగు బజార్ నందు శనివారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి ఆస్తి నష్టం వాటిల్లిందని యజమాని మహమ్మద్ ఫరూక్ తెలిపారు. బొంగుబజార్ లో ఖాళీ ప్లేసులో నిల్వ ఉంచిన స్క్రాప్ అనగా టైర్లు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు తదితరాలు అగ్ని ప్రమాదానికి గురైనట్లు వివరించారు. కాగా ఈ విషయమై సమాచారం అందుకున్న ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది మరియు మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం అయిందని తెలిపారు. కాగా ప్రమాదంలో సుమారు ఐదు లక్షల రూపాయల నష్టం వాటిలినట్టు యజమాని తెలియజేశారు

## నేడు పల్లా జాతీయ కవితా పురస్కారం -2025 సదస్సు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర (శివాలయం) ఆలయ ప్రాంగ ణంలో పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని యువ సాహితి వ్యవస్థాపకులు డాక్టర్ పల్లాకృష్ణ తెలిపారు. ఎనిమిదవ పల్లా జాతీయ కవితా పురస్కారం 2025తో పాటు రూ.7500 నగదు బహుమతి అందుకోబోతున్న కవి హైదరా బాద్ కు చెందిన ప్రముఖ సినీ, టివీ సీరియల్ గేయ రచయిత మంటలు స్నా నం కవితా సంపుటి కవి మౌనశ్రీ మల్లిక్, ఈ కవితా సంపుటిని ప్రముఖ సాహి తీ విమర్శకులు, న్యాయవాది సి.వి సురేష్ సమీక్షిస్తారని వివరించారు. పుర స్కార ప్రదానోత్సవ సదస్సుకు ముఖ్య అతిథిగా కొనిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థా పకులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ప్రత్యేక అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డీకే చదువుల బాబు, అధ్యక్షులుగా ప్రముఖ అనువాద రచయిత డాక్టర్ కొమ్మిశెట్టి మోహన్ రానున్నారని తెలియజేశారు. ఈ సాహితీ సదస్సుకు కవులు, రచయితలు, సాహితీ మిత్రులు తప్పక హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రవేశాల కొరకు 16న కౌన్సిలింగ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కడప మరియు అన్నమయ్య జిల్లాలలోని 24 అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రవేశాలకు ఈనెల 16వ తేదీ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సమన్వయ కర్త ఉదయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. కావున 6,7,8,9 తరగతుల ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష రాసిన వారు ఈ కౌన్సిలింగ్ లో సీట్లు పొందవచ్చని, అదే విధంగా 10, ఇంటర్మీడియట్ లో ప్రవేశాల కోసం కూడా నేరుగా హాజరవ్వాలని వివరించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే

### ఎస్సై ఎల్.తిమోతి



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గంగాయ పల్లె చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం కలసపాడు ఎల్ తిమోతి వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వాహనదారులకు జరిమాల విధించారు 8 వాహనాలకు 1830 రూపాయలు జరిమానా వేశామన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకేనని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జగదీష్ శీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లేపల్లి పంచాయతీ శ్రీరామ్ నగర్ దగ్గర శనివారం సాయంత్రం టీవీఎస్ మోపిరెడ్డి పైన వెళుతున్న భార్యాభర్తలు ప్రమాదవశాత్తు కింద పడడంతో భర్త సుబ్బరాయుడు 65 ఏళ్ల మృతి చెందాడు భార్యకు స్వల్ప గాయాలయ్యాయి కుటుంబ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి బ్రహ్మంగారిమఠంలో సుబ్బారాయుడు కుమారుడు నాగార్జున చారి వెల్డింగ్ షాప్ పెట్టి జీవనం కొనసాగించుకుంటున్నాడు ఆయన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కాశినాయన మండలం ఇటుకల్లా పాడు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు ఆయన భార్య వచ్చారు శనివారం సాయంత్రం తిరిగి టీవీఎస్ మోపిడిపై వారి గ్రామానికి వెళ్తుండగా టీవీఎస్ మోపెడుకు సుబ్బరాయుడు భార్య చీర చుట్టుకోవడంతో ఒక్కసారిగా ఇద్దరు కింద పడ్డారు అప్పటికే సుబ్బరాయుడు కి తలకు పెద్ద గాయం కావడంతో రక్తనాళాలు పగలడం వలన 108లో ప్రొద్దుటూరు తీసుకెళ్తుండగా చనిపోయాడు బ్రహ్మంగారిమఠం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన రెడ్యం సోదరులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, చిన్నశింగనపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరులు ఇరగంరెడ్డి రామకృష్ణారెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని స్వగ్రామం చిన్న శింగనపల్లెలోని వారి స్వగృహానికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న వైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్‌చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి శనివారం ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డి పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణారెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని రెడ్య%శీ% సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి కోసం బిటెక్ రవి కృషి

### టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** గండి ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి కోసం టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి కృషి చేస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానాన్ని ఆయన సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణ మాస వారాల్లో స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. అలాగే ఆలయ పునః నిర్మాణ పనులకు సంబంధించి ఎక్కడ అడ్డు పడలేదని, పనులు పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కూడా పనులకు అడ్డు తగలలేదని, వీరి చేతకాని తనం వల్ల పునః నిర్మాణ పనులు పూర్తి కాలేదని మండిపడ్డారు. వైకాపా నాయకులకు హిందూ ధర్మ ఆచారాలు, సంప్రదాయాలు తెలియవని, పెండింగ్ పనులు పూర్తి అయితేనే ఆలయ పునః నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గతంలో తమ ప్రభుత్వం పోయిన వెంటనే ఆలయ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పదవుల కోసం, శిలాఫలకంలో తమ పేర్ల కోసం ఎప్పుడు ప్రాకులాడ లేదన్నారు. అధికారం ఉందని, అధికార దర్పం ప్రదర్శించలేదని, సామాన్య భక్తుల వల్లే స్వామి వారిని దర్శించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, ఆలయ మాజీ ఛైర్మన్ లు వెంకటస్వామి, భాస్కర్ నాయకులు శివకృష్ణారెడ్డి, వేమాకుమార్, డక్కారమేష్, మడక శ్రీను, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అధికారి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నూరు-2లో వేసే వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమా మహేశ్వర రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాక్సినేషన్ వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గోల్డ్ చైన్ గురించి వివరించారు. అలాగే ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట పిహెచ్సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.వినయ్ కుమార్ రెడ్డి, సిహెచ్ఓ ముని రెడ్డి, సూపర్వైజర్ సుబ్బరామయ్య ఎమ్మె హెచ్ పి వనజ, ఏఎన్ఎం రెడ్డమ్మ, మహేశ్వరి ఆశా కార్యకర్తలు అంగనవాడి టీచర్ తదితరులున్నారు.

## హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల మురికి గుంటగా మారిన ఆదిరెడ్డిపల్లి



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** హైవే పనులు చేసే కాంట్రాక్టర్ తాగునీరు పైపులను పగలగొట్టడంతో త్రాగునీరు కలిసితమౌతుందని ఆది రెడ్డిపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి పైపులలో మురికి నీరు కలుషితమై అనారోగ్యం పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి త్రాగునీటి పైపులను మారమ్మత్తులు చేయవలసిందిగా కోరుతున్నారు.

## హాలిడే స్పాట్‌గా..

# అదినిమ్మాయపల్లి ఆనకట్ట

### సందడి చేస్తున్న కృష్ణా జలాల పరవళ్ళు

### నీటిమట్టం 7.6 అడుగుల

### ఆనకట్టవద్ద 1800 క్యూసెక్కుల నీరు విడుదల



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని హాలిడే స్పాట్‌గా పిలవబడే అదినిమాయపల్లి ఆనకట్ట వద్ద శనివారం కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రాజెక్టు నుండి నీటిని అధికారులు వదిలారు. ఆ నీరు కమలాపురం, వల్లూరు మండలాల మీదుగా ప్రవహిస్తూ పంచమ నది సంగమంలో కలిసినది. శనివారం సాయంత్రానికి అదినిమాయపల్లి ఆనకట్ట వద్ద సుమారు 7.6 అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తున్నది. 1800 క్యూసెక్కుల నీరు దిగువ ప్రాంతాలకు అధికారులు వదిలారు. అదినిమాయపల్లి ఆనకట్ట వద్ద నీరు పుష్కలంగా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో రైతులు వరి పంటలు సాగు చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రాజెక్టు నుండి నీరు రావడంతో నది పరివాహక ప్రాంతాలలోని భూగర్భ జలాలు పెరిగి బోరు బావులలో పుష్కలంగా నీరు ఉండడంతో ఈసారి ఖరీఫ్ లో వరి రైతులకు నీటి కష్టాలు తీరనున్నాయి.

**ఆదినిమాయపల్లి ఆనకట్ట ప్రత్యేకత**

ఆధునిక రాయలసీమలో మొట్టమొదటి నీటి ప్రాజెక్టుల్లో కేసీ కెనాల్ ఒకటి. కర్నూలు జిల్లాలోని సుంకేసుల వద్ద ఈ కాలువ మొదలవుతుంది . కె సి కెనాల్ గా పిలవబడే కర్నూల్ - కడప కెనాల్ మీద ఉన్న చివరి ఆనకట్ట ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట . 150 సంవత్సరాలక్రితం 1868లో కొట్లూరు, కొమ్మలూరు గ్రామాల సమీపంలో పెన్నా నది మీద అదినిమ్మాయపల్లి ఆనకట్ట కట్టబడింది. ఆదినిమ్మాయపల్లికి కొంచెం ఎగువన పెన్నానదిలో కుందూ, పాపాగ్నినదులు, పాగేరు వంక కలుస్తాయి. ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట నుండి నీరు ఒకపక్క కేసీ కెనాల్ కు (దేవునికడప చెరువు - కృష్ణాపురం వరకు ), మరోపక్క పెన్నానది మీద దిగువకు వదిలిన నీరు సోమశిల రిజర్వాయరుకు వెళతాయి. అదినిమ్మాయపల్లి ఆనకట్ట వద్ద బ్యారేజీ నిర్మించాలి అని చుట్టుపక్కల రైతుల కోరిక. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పుష్పగిరి అత్యంత సమీపంలో ఉన్న అదినిమ్మాయపల్లి ఆనకట్టకు పర్యాటకుల తాకిడి బాగానే ఉంటుంది. ప్రజారవాణా పెద్దగా లేని ఈ ప్రాంతానికి ఖాజీపేట, వల్లూరు, కమలాపురం, చెన్నూరు తదితర మండలాల ప్రజలు సొంత వాహనాల్లో వచ్చి సందర్శించి వెళ్తుంటారు. ఆదినిమ్మాయపల్లి సందర్శించే వారు వీలుంటే తప్పక పుష్పగిరిని కూడా సందర్శించొచ్చు.

## తుమ్మలపల్లె యూసిఐఎల్‌లో ఘనంగా

# 70వ డిఏఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు

### ఆకట్టుకున్న డి.ఆర్.డి.ఓ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ ప్రసంగం




**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండల పరిధిలోని స్థానిక తుమ్మలపల్లె యూసిఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) కర్మాగారంలో లో శనివారం ఉదయం ఘనంగా 70వ డిఏఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను యూసీఐఎల్ యజమాన్యం నిర్వహించింది. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ హాజరవుగా..చీఫ్ సూపరింటెండెంట్ (ప్రొడక్షన్) ఎల్.కోటేశ్వరరావు మరియు గని మేనేజర్ బాదవత్ శ్రీను వరుసగా డాక్టర్ సాహూ మరియు ప్రమీల ఖుంటియాలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనస్వాగతాన్ని పలికారు. డిఏఈ ప్లాటినం జూబ్లీ ప్రాముఖ్యతపై పరిచయ ప్రసంగాన్ని మిల్లు అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ విపిన్ కుమార్ శర్మ చేయగా..మెకానికల్ అదనపు సూపరింటెండెంట్ ఎన్.వి రాజేష్ అధికారికంగా డాక్టర్ సాహూను ప్రేక్షకులకు పరిచయం చేశారు. అందులో భాగంగా డి.ఆర్.డి.ఓ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ మాట్లాడుతూ..రక్షణ రంగంలో శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతి మరియు భారతదేశ అణు మరియు పారిశ్రామిక రంగాలతో దాని పరస్పర సంబంధం గురించి ఆయన తన లోతైన అంతర్ దృష్టి గురించి క్లుప్తంగా వివరించగా...గని డిప్యూటీ జనరల్ మేనేజర్ హెచ్.ఓ.డి కిషోర్ భగత్ మరియు మిల్ జనరల్ మేనేజర్ హెచ్.ఓ.డి సుమన్ సర్కార్ లు ఆలోచింపజేసే ప్రసంగాన్ని చేస్తూ..యూసీఐఎల్ యొక్క కార్యాచరణ పురోగతులు మరియు భవిష్యత్తు దృక్పథాన్ని హైలైట్ చేశారు. అనంతరం డాక్టర్ బెనుధర్ సాహూ చేసిన కృషికి గుర్తింపుగా యూసిఐఎల్ ప్రముఖులు డి.ఏ.ఈ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు. అనంతరం జియాలజీ అదనపు సూపరింటెండెంట్ అమ్జత్ అలీ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. అయితే బాగా సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమం జ్ఞాన మార్పిడికి ఒక అద్భుతమైన వేదికగా పనిచేసింది మరియు శాస్త్రీయ ప్రముఖులతో సహకారం ద్వారా భారతదేశం యొక్క అణుశక్తి వారసత్వాన్ని జరుపుకోవడంలో యూసీఐఎల్ నిబద్ధతను సూచిస్తుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.మిశ్రా, విజయ్‌కుమార్, కె.నాగరాజు, బి.నవీన్ కుమార్ రెడ్డి, గంగాధర్, వాసుదేవ్ రెడ్డి, ఎల్.రాజేష్, టి.సి.ఎస్.రెడ్డి, హిమాన్షు తివారీ, ఎస్.కె.టాప్నో, సి.కిషోర్, ఇ.రాజు, ఎండీ.మునీర్, గణేష్ ఎస్.ఎస్.రవి, పి.శ్రీహర్ష, ఎల్.శ్రీహర్ష, కిరుపాం, కిరుత్పాదం, జెడి కన్నన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయవిజ్ఞాన సదస్సు




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్, సూచనల మేరకు శనివారం పానల్ న్యాయవాదులచే "మధ్యవర్తిత్వంపై" కడప కోర్టు ప్రాంగణం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వము యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు, మధ్యవర్తిత్వం అంటే ఒక మధ్య మతి తన నైపుణ్యంతో కక్ష దారుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియ అన్నారు, మధ్యవర్తి కక్షిదారులకు తమ సమస్యలను తానే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే కార్యక్రమమని వారు పేర్కొన్నారు మధ్యవర్తి అంగీకార పత్రంలో షరతులను కచ్చిదారులకు వివరించి ఖరారు చేసి క్లుప్తంగా ఉండే ఒప్పంద పత్రాన్ని తయారుచేస్తారు, ఇది పూర్తిగా ఆంతరంగికమైన ప్రక్రియ అని అన్నారు, ఆదేశిక నియమాలు అంటూ ఏమీ లేవని అన్నారు అనంతరం మధ్యవర్తిత్వం సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది హసీనా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వినయ్ కుమార్, పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసరావు, నిర్మల మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్‌ను విధుల నుండి తొలిగించాలి

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వెల్లాల అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని తక్షణమే విధుల నుండి తొలగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్‌ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపాలెం మండలం పరిధి లోని వెల్లాల అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తొలిశమ్మ విద్యార్థులు ఉన్న టైంలో చెట్లను నరికితే ఎక్కడ బయటకు తెలుస్తుందనే ఉద్దేశంతో స్కూల్ తెరవక ముందే పాఠశాల పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో దాదాపు 25 సంవత్సరాలుగా పెరిగిన పెద్ద చెట్లను ఒక చిన్న సాకుతో కరెంటు తీగలకు అడ్డు వస్తున్నాయని చెప్పి వాస్తవానికి ఒక చెట్టు మాత్రమే అడ్డం ఉంటే ఈ సాకుతో దాదాపు లక్షల విలువ చేసే చెట్లను నరికించి విక్రయం జరిపిందని వారు విమర్శించారు. హాస్టల్లో చిన్నచిన్న వర్క్స్ కు సంబంధించి మిగిలిన ఐరన్ ప్లాస్టిక్ పైపులు మిగిలిన పుస్తకాలను అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. ఇవన్నీ ఎక్కడ బయటపడతాయని ఉద్దేశంతో హాస్టల్లో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకుండా మెయింటెనెన్స్ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రిన్సిపల్ గా ఉండి హాస్టల్ క్వార్టర్స్ లో ఉండాలి కానీ ఆమె నివాసానికి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థుల పర్యవేక్షణ చూసుకోకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా హాస్టల్లో సన్న బియ్యం వచ్చినప్పటికీ స్టోర్ బియ్యం తోనే విద్యార్థులకు భోజనం పెడుతూ మెనూ బిల్లులను అన్యాక్రాంతం చేస్తుందని వారు విమర్శించారు. ఇక్కడ తానే రాజు తానే మంత్రి నతాను చెప్పిందే శాసనం అన్న విధంగా వ్యవహరిస్తూ పేద విద్యార్థుల సీట్ల విషయానికి వస్తే ఒక్కో సీటు కు 10 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తుందని వారు తెలియజేశారు. నామమాత్రానికి ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయని చెప్పి ఎగ్జామ్ రాసిన పిల్లల మార్క్స్ ఇంతవరకు తెలియని పరిస్థితి ఎక్కడ సీటు వచ్చిందో ఎవరికి సీట్ రాలేదో విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారని, ఎవరు డబ్బులు ఇస్తే వారికి సీటు అలాట్మెంట్ ఇలా పేద విద్యార్థుల సీట్లు కూడా అమ్ముకోవడం లో ఈమె ముందంజలో ఉన్నారని వివరించారు. తక్షణమే వీటన్నింటినీ జిల్లా కలెక్టర్, అంబేద్కర్ గురుకుల పాఠశాల డిస్టిక్ కోఆర్డినేటర్ పరిగణనలోకి తీసికొని చర్యలు తీసుకొని వెల్లాల గురుకుల పాఠశాల పై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిపి ఇక్కడి ప్రిన్సిపాల్‌ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్‌ఎస్‌ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## స్వయంభు నరసింహ స్వామికి వైభవంగా అభిషేక పూజా కార్యక్రమాలు

**బద్వేల్ మేజర్ న్యూస్** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ స్వయం భులక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు ఆషాడ మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. అభిషేక పూజ కార్యక్రమం అనంతరం తదుపరి దేవదామూర్తులకు ఆలయ ప్రధాన పురోహితుడు పెంచలయ్య స్వామి ఆధ్వర్యం లో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులు కాయా కర్పూరం అర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు స్వామి వారి సన్నిధిలోకి స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ దోషాలు, నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం, తొలగిపోతు ఉన్నాయి,అలాగే ఆషాడమాసం లో స్వామివారి ఒడిలో అమ్మ వారు ఉంటారు కనుక అప్పుడు అమ్మవారిని దర్శించుకోవడం వలన ఋణ బాధలు తొలగిపోయి లక్ష్మీ కటాక్షం కలుగుతుందని ప్రగాఢ నమ్మకం, అలాగే స్వామి గారు మా సమస్య ఎమి ఉన్న



అయన మాకు తెలియజేస్తూ మాకు పరిస్కారం తెలుపుతూ అందుబాటులో ఉంటూ ఉన్నారు అని స్వామి వారు నాడి పట్టుకొని ఆరోగ్యపరంగా ఏ సమస్య ఉన్న మాకు తెలియజేసి తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారని తెలియజేశారు, తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందించడం జరిగినది కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో రోగుల సహాయకులకు అన్నదానం

**కడప టౌన్ మేజర్ న్యూస్:** శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ అధ్యక్షులు వై. సాయి కిరణ్ రాజు మాట్లాడుతూ శనివారం రిమ్స్ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవసేవయే మానవ సేవకు భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. తమ ట్రస్టు నిర్వహించే సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ సభ్యులు నరహరి, కార్తీక్, భార్గవ్, ధరణి , శ్రావణి, పిచ్చమ్మ పాల్గొన్నారు.



## 'జింకా'కు గౌరవ డాక్టరేట్ ప్రదానం




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వానికి చెందిననీతి అయోగ్ సంస్థ గుర్తింపు పొందిన 'మనం ఫౌండేషన్' 9వ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాదు లోని త్యాగరాజు గానసభలో ప్రొద్దుటూర్ కు చెందిన ప్రముఖ సాహిత్యవేత్త జింకా సుబ్రమణ్యంకు గౌరవ డాక్టరేట్ పద్మ ప్రతిభ జాతీయ పురస్కారాన్ని శుక్రవారం సాయంత్రం అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తి శ్రీరామమూర్తి, గ్రంధాల అధికారి మారేళ్ళ శ్రీనివాస రావు, రైల్వేడివిజనల్ డిఎస్పి సుబ్బారావు, పత్రికా సంపాదకుడు జాబిలి చాంద్‌భాషా, ముఖ్య అతిథులుగా వంశీ రామరాజు, దైవజ్ఞ శర్మ, కవి రఘువీర ప్రతాప్, మనం ఫౌండేషన్ చైర్మన్ చక్రవర్తి, కవులు సంగీత గాయకులు సంఘ సేవకులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధికై భవిష్యత్ కొరకు సిపిఐ పోరాటం

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర




**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గ సిపిఐ 6వ మహాసభ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ముందుగా పట్టణం లోని పొట్టి శ్రీరాములు సర్కిల్ (మార్కెట్ కూడలి) నుండి ర్యాలీగా బయలుదేరి రాయల్ సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు చేరుకోవడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భవిష్యత్తులో మైదుకూరు నియోజకవర్గం, కడప జిల్లా సమగ్ర అభివృద్ధికై భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమని, జిల్లాలోని ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ పంట కాలువలు లేకపోవడం వలన నీరు ఉండి కూడా జిల్లాలోని రైతులు కరువులను ఎదుర్కొంటూ పంటలు పండక అప్పుల పాలు అవుతున్నారని, మైదుకూరు నియోజక వర్గం లో కేసీ కెనాల్ క్రింద సాగు చేస్తున్న పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు చేరాలంటే రాజోలి రిజర్వాయర్‌ను తక్షణం యుద్ధ ప్రాతిపదికన నిర్మించవలెనని, మైదుకూరులో మూతపడిన దాణా కర్మగారాన్ని పునరుద్ధరించాలని, జిల్లాలో నూతన పరిశ్రమలను ఏర్పా టు చేయవలెనని, పెండింగ్ ప్రాజెక్టుల, పంట కాలువల, పరిశ్రమల ఏర్పాటుకు భవి ష్యత్తు పోరాటాలే శరణ్యమని వారు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగసుబ్బారెడ్డి, పి. సుబ్బ రాయుడు, పి. చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ మహాసభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్య దర్శులు ఏ.వి.శివరాం, జె. హృదయ్ నాథ్, సిపిఐ మైదుకూరు రూరల్ మండల కార్యదర్శి ఎస్. షావల్లి, సహాయ కార్యదర్శి ఎస్.బాల సుబ్బ య్య, సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులు పి.పవన్, కె.జయరాజు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బి. వి. శ్రీనివాసులు, బి.పీరయ్య, ఎస్. రంతుల్లా, బి. మఠం మండల కార్యదర్శి పి. ప్రభాకర్, సహాయ కార్యదర్శులు నారాయణ, రవి, చాపాడు మండల నాయకులు కె.రామాంజనేయులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని జాతీయ రహదారి రోడ్డున ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు తన సిబ్బందితో కలిసి ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం అన్ని ఏరియాలో తన సిబ్బందితో కలసి వాహనాలను మమ్ములను తనిఖీ చేశారు. వాహనాల తనిఖీల భాగంగా అనుమానిత ద్విచక్ర వాహనాలు కార్లు,ఇతర వాహనాల్లో తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు కౌన్సిలింగ్ అందించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అప్పుడే ప్రమాదం నుంచి జాగ్రత్త పడే విధంగా చర్యలు తీసుకోవచ్చు. అతివేగం కూడా మంచిది కాదని సూచించారు.

## వల్లూరు సొసైటీ అధ్యక్షుడిగా లేబాక నాగేశ్వర రెడ్డి

**వల్లూరు మేజర్ న్యూస్** వల్లూరు మండల వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షుడిగా లేబాక నాగేశ్వర రెడ్డి నియమితులయ్యారు. మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన లేబాక నాగేశ్వర రెడ్డి రాజకీయంగా మండల స్థాయిలో కీలకంగా పని చేస్తూ, ప్రజల మద్దతు పొందారు. ఈ సందర్భంగా లేబాక నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, తనను సొసైటీ అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డికి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..



# ఇది కొరియా కాదు.. నువేం కిమ్ కాదు

## కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం కాంగ్రెస్ పరిస్థిది అంతంత మాత్రం ఉన్నపుడు యువత/ సీనియర్ కార్యకర్తలు పార్టీని ముందుకి నడిపించారు..ఈ మధ్య జరిగిన 2024 ఎలక్షన్స్ లో కూడా యువత వారి భవిష్యత్తును పక్కన పెట్టి ఎన్నో ఉడి-దడుకు లు తట్టు కొని ముందు ఉండి నడిపించారు. ఈ డిసిసి వచ్చినప్పటి నుండి వాళ్లందరూ పార్టీ ఆఫీస్ కు పార్టీ కార్య కలాపాలలకు దూరం అయ్యారు. ఇపుడు ఉన్న డిసిసి కోఆర్డినేటర్ లు ఏ ప్రోగ్రామ్ చేయరు..మీరు డిసిసి అయిన పట్టి నుండి ఎన్ని ప్రోగ్రామ్స్ చేశారో ఒకసారి ఆలోచన చేయాలి.. పోనీ ప్రజల సమస్య లు తెలుసుకొని నాయకుడు / కార్యకర్త ఏదైనా ప్రోగ్రామ్ చేస్తే వారికి సోకస్ నోటీసులా ఇది రెడ్ బుక్ రాజ్యాంగం కన్నా ఘోరంగా ఉంది..నీ నియంతన పాలన పక్కన బెట్టి ,ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి తోడుగా పోరాటం చేయమని కోరుతున్నాం.

# రక్తదాన శిబిరం దిగ్విజయం



**కడప సిటీ మేజర్ న్యూస్** కడప పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ నందు కడప జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్ రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ యశస్వి పాల్గొన్నారు. అతిథులు సురేష్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు వారం రోజులు పాటు కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు.. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందం గా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.. రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని తెలియజేశారు. రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ యశస్వి మాట్లాడుతూ ఏ ప్రయోగశాలలోనూ తయారు అవ్వనిది రక్తం మాత్రమే అలాంటి రక్తాన్ని మనిషి మాత్రమే దానం చేయగలరని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని ఆ లాభాలను గురించి అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. పప్పులేటి శివాంజనేయ జూటూరు విజయ్‌కుమార్, తారిఖ్, పట్టుపోగుల సుబ్బారావు, ఓబయ్య, గురుకిరణ్ పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**పులివెందుల వేముల మేజర్‌న్యూస్** సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం వేముల మండలంలోని నల్లచేరువు పల్లె గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డితో కలిసి ఇంటిఇంటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మా రెడ్డి జోగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లచేరువు పల్లె గ్రామ టీడీపీ నాయకులు బాలపుల్లా రెడ్డి, ధరణిరెడ్డి సత్యమారెడ్డి, తో కలిసి ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అంద జేసి వారి వద్ద నుండి సలహాలు సూచనలు తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్ల పార్థసారథి రెడ్డి స్వీకరించారు. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నల్ల చేరువుపల్లె గ్రామానికి చెందిన అరిగెల శివ కుమార్ సుబ్బారాయుడు, విజయ రత్నం రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వెంకటరామిరెడ్డితో సహా 10 కుటుంబాలు నల్లచేరువు పల్లె టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్‌కు నాగార్జున రెడ్డి పరామర్శ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్ల పట్టణంలోని ముస్లిం కోట వీధికి చెందిన మాజీ పంచాయతీ వార్డు మెంబర్ హమీద్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ కు వెళ్లి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని పరామర్శించడం జరిగింది. హమీద్ తన చిన్ననాటి స్నేహితుడు అని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది. హమీద్ చిన్నప్పటినుంచి ఆపదలో ఉన్న వారికి తన చేతనైన సహాయం చేసే వారని, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేశారని ఆ తర్వాత వైఎస్ఆర్ పార్టీలో నమ్మకమైన నాయకుడుగా పని చేస్తున్నట్లు నాగార్జున రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు నెంబర్ హుస్సేన్ పీరా. నరసింహా, వెంకట్ లు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

## దువ్వూరు పట్టణ టీడీపీ కన్వీనర్ పాపినేని రాంబాబు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి సూచనలతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మండల కేంద్రమైన దువ్వూరులోని దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు, మైనార్టీ నాయకులు తాహిర్ హుస్సేన్ తదితరులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగినది .సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దువ్వూరులోని 15 బూతు ఇంచార్జి వై.గౌస్ బాషా, 16వ బూత్ ఇంచార్జి యల్. తాహీర్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పర్యటించి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, పఠాన్ బందే ఖాన్, తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఎల్ఈ వ్యాధి బాధితుడికి కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ ఆర్థిక సహాయం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 23వ వార్డుకు చెందిన షేక్ అరీఫ్ అనే వ్యక్తి అరుదైన ఎస్ఎల్ఈ వ్యాధితో బాధపడుతూ సహాయం కోసం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష కార్యాలయానికి వెళ్ళి తన అనారోగ్య పరిస్తితిని వివరించి ఆర్థిక సహాయాన్ని కోరారు. ఈ చికిత్సకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుసుకున్న ఇర్ఫాన్ బాషా వెంటనే స్పందించి అరీఫ్ కు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వ కోణంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఆరీఫ్‌ను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆరిఫ్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో యువత విరివిగా పాల్గొనాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో యువత విరివిగా పాల్గొనాలని ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వా సుపత్రి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రంగనాథ్, బ్లడ్ బ్యాంక్ డాక్టర్‌గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం స్థానికజిల్లా ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాల పోస్టర్‌ను వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు రక్తదానం చేసేందుకు ముందుకు వస్తారని వివరించారు. ఇటువంటి కార్య క్రమాలను నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 16న చాపాడు ఉప మండల ఎంపీపీ ఎన్నిక



**చాపాడు మేజర్‌న్యూస్ :** పల్లవోలు ఎంపిటిసి, చాపాడు ఉపమండలా ధ్యక్షుడు ఎన్నికను ఈనెల 16వ తేదీన నిర్వ హించినట్లు ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. ఉప మండలాధ్యక్షు రాలుగా ఉన్న నగరి సుందరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ స్థానమును 16వ తేదీన ఎన్నిక ద్వారా పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పల్లవోలు ఎంపీటీసీ స్థానమును కూడా భర్తీ చేయనున్నట్లు ఎంపీడివో వీర కిషోర్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
13 జూలై 2025

# ఏది జీవితం.. ఏది మృత్యువు..?

## ఓ మహార్షి... ఓ మనీషి...

జీవితంలో సంభవించే ప్రతీదీ మనవల్ల జరగదు. మనకు జరగదు. కానీ చర్యలు జరగకుండా మాత్రం మనం జాగర్త పడవచ్చు. ఒక్కటి మాత్రం నిజం. జీవితం సాఫీగా సాగదు. అసలేమీ బాధ్యతలు, విధులు లేకుండా ఉన్నట్లయితే కొంతమేరకు సాఫీగా జరగవచ్చు. కానీ పూర్తిగా సాఫీగా జీవితం సాగదు.

ఒకరి మీద మనం ఆధారపడి బతికినన్ని రోజులు మనకు జీవితం గురించి అంతగా తెలియదు. కారణం ఇక్కడ బరువు మోసేవారు వేరు, భరిస్తున్నవారు వేరు, అనుభవిస్తున్నవారు వేరు. ఎప్పుడయితే మనం బరువు బాధ్యతలు మోయడం ప్రారంభిస్తామో అప్పుడు జీవితం మనకు మెల్లమెల్లగా నేర్పించడం ప్రారంభిస్తుంది. ఈ నేర్చు కోవటం అనేది మనం ఎలా తీసుకుంటామో అన్న దానిపై మన ప్రజ్ఞా పాతవాలు ఆధారపడి ఉంటాయి. నేర్చుకోవటం అనే ప్రక్రియ ప్రారంభ మయినపుడు భౌతిక మానసిక సంఘర్షణలు తప్పనిసరిగా ఉంటాయి. తెల్లారి లేస్తే మనం సంచరించవలసినది అడవిలో కాదు, మానవ సమాజంలో తిరగాలి. అడవిలో అయితే అక్కడున్న జంతువులను బట్టి వ్యూహాలు మార్చుకుంటాము. ఎందుకంటే పాము కాటేస్తుంది, పులి మింగేస్తుంది, ఎలుగుబంటి చీరేస్తుంది.. ఇలా వాటి స్వభావాలు మనకు ముందే తెలుసు కనుక వాటికనుగుణంగా మనం వ్యూహాలను మారుస్తాము లేదా జాగర్త పడతాము. ఆ జంతుజాలం కూడా వాటి సహజ స్వభావానికి వ్యతిరేకంగా అస్సలు ..అస్సలు అంటే అస్సలు ప్రవర్తించవు.

కానీ.. మనిషి స్వభావం గుర్తెరగాలంటే బహుశా ఆ దేవుడికి కూడా సాధ్యం కాదు. మనమెంత?మహా మనకు ఏమి తెలుసంటే మనిషి సంఘజీవి. సంఘం లేకుండా ఉండలేడు. కానీ మనిషిలో మల్టీ డైమన్షనల్స్ ఉంటాయి. అపరిచితుడు లాగా ఎప్పుడు, ఎక్కడ, ఎలా రియాక్ట్ అవుతాడో, ఎలా మాట్లాడుతాడో, ఎదుటివాళ్ళు చెప్పే విషయాన్ని ఎలా తీసుకుంటాడో కూడా అంచనా వేయలేము. ఒక్కోసారి వైల్డ్‌గా రియాక్ట్ అవుతాడు. ఒక్కోసారి మృదువుగా స్పందిస్తాడు. కనుక మృగాల కన్నా మనుషులే ప్రమాదకారులు. సత్తెకాలపు మనుషులు, సిద్ధాంతాలను పట్టుకొని వేలాడేవారు ఏదో కొద్ది మంది తప్పించి, జనాలందరూ నేడు అంతుబట్టకుండానే ఉంటారు.

మరికొందరుంటారు.. ఈ భయంకరమయిన సమాజంలో తెలివిగా తప్పించుకొని ఈదుకుంటూ బ్రతికేవారు. ఇది చాలా కష్టసాధ్యమయిన విషయం, కానీ తప్పదు. బతకాలంటే ఈ ప్రక్రియ తప్పదు అనేది వారి వాదన. 80 సంవత్సరాల ఇద్దరు వృద్ధులను గనుక మనం తీసుకుంటే, ఒకరి జీవితం వారు నిర్దేశించుకున్నట్లు కొద్దో గొప్పో తేడాతో నడిచింది. మరొకరి జీవితం కష్టాలు,

**జీవితం సమస్యల వలయం...సాఫీగా సాగదు. ఏదైనా గట్టి సమస్య ఎదురైతే ప్రత్యామ్నాయాలు వెదకాలి. తమనో, ఎదుటివారినో నిందించుకొంటూ కూర్చోకూడదు. సమస్యకి భయపడితే భయం మనలను భయపెట్టి చంపేస్తుంది. తెగించి అడ్డంగా నిలబడితే సమస్యలు వాటికవే పారిపోతాయి. అందుకే సమస్యలు వస్తే ఎదుర్కొనే ధైర్యం ఇవ్వు దేవుడా..! అని కోరుకోవాలి.**



కడగళ్ళు, కన్నీళ్ళు, సమస్యలు. అయినా ఇతను 80 సంవత్సరాలకి వచ్చాడు, తనూ వచ్చాడు. కానీ మొదటి వృద్ధుడి జీవితంలో చెప్పుకోదగ్గ అంశాలు తాను పుస్తకం రాయడానికి లేవు. కానీ రెండో వృద్ధుడి జీవితంలో రకరకాల మ్యాజిక్‌లు, ఒక ఉద్గ్రంథం రాయడానికి ఉపకార సాధనాలు అయ్యాయి. అవి భవిష్యత్ తరాలకి మార్గదర్శకాలు అయినాయి.

బండి సాఫీగా రోడ్డుపై వెళ్తోంది.. వెళ్ళినంత వరకు నడిపిస్తాం. సడన్‌గా చక్రం ఊడిపోతే లేదా ఏదైనా గట్టి అవాంతరం ఎదురైతే ప్రత్యామ్నాయాలు వెదకాలి గానీ తమకు తాము నిందించుకుంటే, నిందించుకొని కూర్చుంటే రాత్రవుతుంది. క్రూరమృగాలు సంచరిస్తాయి. కనుక జీవితం సాఫీగా సాగదు. నా మిత్రుడన్నట్లు 'సమస్య వస్తుందనే భావించి ముందుకు సాగాలి. అలా ఫీలయ్యి సాగితే ఆ సాగడం అనేది సాఫీగా జరిగిపోతే మంచిదే. అందరూ హ్యాపీస్. కానీ ఒక వేళ సమస్య వచ్చిందనుకోండి, ఆ సమస్య వస్తుందని మనం ముందే ప్రిపేరయి ఉంటాం కాబట్టి దాని పరిష్కరించుకొని ముందుకు సాగుతాము. అంతి మంగా విజేతలవుతాము. మనం పొద్దున్నే మంచంపైనుండి దిగేటపుడు 'దేవుడా నాకు ఈ రోజు ఎలాంటి సమస్యలు ఇవ్వవద్దు! అని కోరుకోవటం మూర్ఖత్వం. కానీ సమస్యలు వస్తే ఎదుర్కొనే ధైర్యం ఇవ్వు దేవుడా! అని కోరుకోవడం ఉత్తమం.

విచిత్రం చెప్పనా! ఒక్కోసారి ఒకేరోజు రెండు, మూడు సమస్యలు వెంటవెంటనే వచ్చి ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. నాడీ వేగం పెరుగుతుంది. తట్టుకోలేని వారు గుండె పట్టుకొని డాక్టర్‌ల వద్దకు పరుగెడతారు. కొద్దిగా ఓపిక పట్టి ఆ సమస్యల తీవ్రతను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించుకుంటూపోతే, గాబరా పడకుండా మధ్యాహ్నం రెండింటికి ఒక్కసారి కొండంత అనుకున్న సమస్యలు దూదిపింజల్లా ఎగిరిపోయి హృదయం తేలికవుతుంది. ఇక్కడ కావలసింది ఓర్పు, కంగారు పడకుండా ఉండటం.

ఒకరోజున మూడు సమస్యలు వెంటవెంటనే వచ్చాయి. అలాగని ఒకరోజు వెంటవెంటనే మూడు శుభవార్తలు రావు. మహా అయితే ఒక్కటే వస్తుంది. ఇంక ఏం చేస్తాం? దానికే సంబరపడాలి. మళ్ళీ ఇక్కడ అతిగా సంబరపడకూడదు. పద్దామా!, గుమ్మం దగ్గర సమస్య నిట్టనిలువుగా నిలబడి ఉంటుంది. ఉదాహరణకు 'ఒక రోగి శస్త్ర చికిత్స నుండి మేల్కొంటాడు. డాక్టర్ లోపలికి వెళ్ళి 'సరే!, నా దగ్గర ఇపుడు చెడువార్తలు, శుభవార్తలు రెండు ఉన్నాయి. ముందుగా నీకు ఏది కావాలి?' అని అడిగాడు. దీనికి ఆ రోగి 'డాక్టర్ సార్, నాకు ముందుగా చెడువార్త చెప్పు, అనంతరం శుభవార్త చెప్పండి. ఎందుకంటే చెడువార్త నన్ను ఒకవేళ కుంగదీస్తే, ఆ తరువాత మీరు చెప్పే శుభవార్త నన్ను తిరిగి పైకి తీసుకువస్తుంది, నాలో ప్రాణం నింపుతుంది, నాలో ధైర్యాన్ని నింపుతుంది. నాకు సానుకూలమయిన ఆలోచన అంటే చాలా ఇష్టం' అన్నాడట. డాక్టర్‌గారు అలానే చేసారు.

సాధారణంగా మనకు ప్రతికూల మార్పులు, వార్తలు, నిర్ణయాలు నచ్చవు. వాటిని ఆపలేము. కానీ కొంతమేరకు జాగర్తపడవచ్చు. ఒకవేళ వస్తే ఎదుర్కోవాలి. విలవిలలాడవద్దు. విలవిలలాడామా? రాలిపోతాము. ఆ...రానీ చూద్దాం..ఆ..రానీ చూద్దాం.. అంటూ ఎదురొడ్డాలి. మొన్నే ఒక సినిమా చూసాను.....'అన్నీ పోగొట్టుకున్నవాడిని కష్టాలు ఏమి చేస్తాయి' అంటుంది ఒక పాత్ర. సమస్యకి భయపడితే భయం మనలను భయపెట్టి చంపేస్తుంది. తెగించి అడ్డంగా నిలబడ్డాము అనుకోండి. సమస్యలు వాటికవే పారిపోతాయి. మరో మానసిక బలహీనుడిని చూసుకుంటాయి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## 14,582 పోస్టులతో.....

## ఎస్ఎస్‌సీ సీజీఎల్ 2025

SSC CGL

ఉద్యోగార్థులకు భారీ గుడ్‌న్యూస్. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవల్ (CGL) ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 14,582 పోస్టులను భర్తీ చేయనుంది. ఈ ఎస్ఎస్‌సీ సీజీఎల్ 2025 పరీక్ష ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లోని గ్రూప్-బీ, గ్రూప్-సీ విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నారు. అలాగే.. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా పోస్టులను బట్టి ఏదైనా డిగ్రీ, సీఏ/ సీఎంఏ/ సీఎస్/ పీజీ డిగ్రీ/ ఎంబీఏ లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థులు పూర్తి నోటిఫికేషన్‌ను చెక్ చేసుకోవడానికి, అప్లయ్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://ssc.gov.in/ చూడొచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులు :**

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్ సెంట్రల్ ఎక్సైజ్, ఇన్‌స్పెక్టర్ - ప్రివెంటివ్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ - ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ - ఆఫీసర్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్ పోస్టులు, ఇన్‌స్పెక్టర్ (Inspector), సెక్షన్ హెడ్, అసిస్టెంట్/ అసిస్టెంట్ సెక్షన్‌ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ (Executive Assistant), రీసెర్చ్ అసిస్టెంట్, డివిజనల్ అకౌంటెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్, సబ్- ఇన్‌స్పెక్టర్/ జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ గ్రేడ్-2, ఆఫీస్ సూపరింటెండెంట్, ఆడిటర్ (Auditor), అకౌంటెంట్ (Accounting), అకౌంటెంట్/ జూనియర్ అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్/ సోర్టింగ్ అసిస్టెంట్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్/ అప్పర్ డివిజన్ క్లర్క్‌లు, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, ట్యాక్స్ అసిస్టెంట్ (Tax Assistant), సబ్ ఇన్‌స్పెక్టర్.

**ముఖ్యమైన సమాచారం :**



ఈ పోస్టులకు అప్లయ్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి ఉండాలి.

వయసు- 2025 ఆగస్టు 1వ తేదీ నాటికి 18 నుంచి 30 ఏళ్లు ఉండాలి.

ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టులను బట్టి రూ.29,200 నుంచి రూ.1,42,400 వరకు వేతనం ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు:**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం :
జూన్ 9, 2025
దరఖాస్తులకు చివరితేదీ: జులై 4, 2025
ఫీజు చెల్లింపునకు చివరితేది : జులై 5, 2025
దరఖాస్తు సవరణ తేదీలు:
జులై 9 నుంచి 11 వరకు
కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షలు (సీబీటీ 1) :
ఆగస్టు 13 నుంచి 30 వరకు
కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షలు (సీబీటీ 2) :
2025 డిసెంబర్

# ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం సాధించాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కార్యాచరణ రూపొందించుకుని కష్టపడితే విజయం మీ సొంతమవుతుందని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సంక్షేమంలో భాగంగా టెన్త్, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన 63 మంది పోలీసు, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది కుటుంబాల పిల్లలకు నగదు ప్రోత్సాహక మెరిట్ స్కాలర్ షిప్ లు, ప్రశంశా పత్రాలను జిల్లా ఎస్.పి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ మాట్లాడుతూ బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయా లని ఆకాంక్షించారు. పోలీసు కుటుంబాల పిల్లలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మెరిట్ స్కాలర్ షిప్ అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు, ఈ స్ఫూర్తితో మున్ముందు రెట్టింపు కృషితో చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ తెలిపారు, విద్యార్థులు వారు ఎంచుకున్న రంగంలో, వృత్తిలో రాణించేందుకు, ఉన్నత లక్ష్యాలను అధిరోహించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలన్నారు. అప్పుడే వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సునాయాసంగా చేరుకోగలరన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ పిల్లల లక్ష్యసాధనకు దిశానిర్దేశం చేయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యం కాపాడుకుంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పోలీస్ సంక్షేమం లో భాగంగా సిబ్బందికి వైద్య పరీక్షలు, అందించడంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ లు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి వారిని అభినందించారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఆర్.ఐ శ్రీశైలరెడ్డి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్,ఈ.సి మెంబర్ ఏప్రిన్, పోలీస్, హోమ్ గార్డు, డి.పి.ఓ సిబ్బంది కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయాలి : సీపీఐ




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** ఈనెల 22,23,24 వ తేదీలలో కడప జిల్లా బద్వేలు పట్టణంలో జరిగే 25 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పోరుమామిళ్ల మండల సిపిఐ సమితి కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శులు కేశవ, పిరోజ్ తెలిపారు. వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికై బద్వేలులో జరుపుతున్న 25వ జిల్లా మహాసభను నిర్వహిస్తున్నారన్నారు. ఈ మహాసభలకు కార్మికులు, ప్రజాసంఘాల నేతలు తమ వంతుగా సహకారాన్ని అందించి, విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య,జగదీష్, శివారెడ్డి, కడపజిల్లా కార్యదర్శి గాలి చంద్ర,రాష్ట్ర, జిల్లా, మండలాల కార్మికులు, ప్రజాసంఘాల నేతలు హాజరు కానున్నారన్నారు.

# ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను సన్మానించిన పాశం మారుతి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను శనివారం మైదుకూరు సిండికేట్ రైతు సేవ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పాశం మారుతి శాలువా కప్పి పూలబొక్కేతో ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వం మైదుకూరు సిండికేట్ సొసైటీ చైర్మన్‌గా నియమించడం పట్ల సహకారం అందించిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మారుతి మాట్లాడుతూ మైదుకూరు ప్రాంత రైతులకు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందిస్తానని ఎమ్మెల్యేకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, రాష్ట్ర రైతు సంఘం ఉపా ధ్యక్షుడు ధనపాల జగన్, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి నాయకులు రమణ పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాలో భాషా పరిరక్షణ సమితి ఉండాలి

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి





**కడప టౌన్ మేజర్ న్యూస్:** మాతృభాషాభివృద్ధి జరగాలంటే ప్రతి జిల్లాలో ఒక భాషా పరిరక్షణ సమితి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం దానికొక చట్టబద్ధత కల్పించి, అది చేసే పనులకు అధికార భాషా సంఘం తోడ్పాటు లభించే విధంగా చూడాలని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం కర్నూల్ టీ జీ వి కళాక్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి తెలుగు భాషా పరిరక్షణ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని, తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పే భాషాభిమానులను ప్రోత్సహించాలని, ప్రతి కార్యాలయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న భాష పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రభుత్వ పాఠశాలలే కాకుండా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు కూడా మాతృభాషాభివృద్ధికి పాటుపడాలని, ఆ పాఠశాలలో తెలుగు భాష కు చేసే సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఒక నివేదికగా పంపాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా విలువలను, నీతిని బోధించే తెలుగు సాహిత్యంశాలను పాఠ్యాంశాలుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తెలుగు ఉపాధ్యాయుడు మాతృ భాషాభివృద్ధిని ఒక అవసరంగా గుర్తించాలని, భాషాభివృద్ధికి సాహిత్య సంస్థలను నెలకొల్పి నిరంతరం కృషి చేసే వారికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని,మాతృభాషలో చదివిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించాలని, ముఖ్యంగా జిల్లా సర్వోన్నతాధికారి జరిపే సమీక్ష సమావేశాల్లో 'తెలుగు వాడకం' అనే అంశాన్ని కూడా జత చేయాలని, సినిమాల్లో తెలుగు భాషా సాహిత్యాలపై చేసే ఎగతాళిని ఖండించాలని, అందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఈరోజు సదస్సులో నిర్ణయించిన శాస్త్రీయమైన ఆలోచనలు, ఆశయాలు, ఉద్దేశాలు వెంటనే కార్యరూపంలో ప్రారంభం కావాలని, అప్పుడే మాతృభాషాభివృద్ధికి మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి యన్ ముక్తేశ్వర రావు విచ్చేయగా ఈ సదస్సుకు గౌరవాధ్యక్షులుగా టీజీ వెంకటేష్, అధ్యక్షులుగా కేసీ కల్కూర, ఉపాధ్యక్షులుగా జె ఎస్ఆర్కె శర్మ,కార్యదర్శిగా డాక్టర్ డి పార్వతి దేవి, కోశాధికారిగా పత్తి ఓబులయ్య, గౌరవ సలహాదారులుగా తూమాటి సంజీవరావు వ్యవహరించారు. ప్రతి జిల్లా నుండి భాషావేత్తలు, భాషాభిమానులు, సాహితీవేత్తలు ప్రతినిధులుగా పాల్గొని తెలుగు భాషాభివృద్ధికి అమూల్యమైన సందేశాలిచ్చి అనేక సూచనలు చేశారు.

# జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి, మరొకరికి గాయాలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కర్నూలు -కడప జాతీయ రహదారిలోని క్రీస్తు రాజపురం వద్ద టిప్పర్ స్కూటర్ ను ఢీకొనడంతో నల్లమగారి బాలనాగయ్య (43) అనే వ్యక్తి మృతి చెందగా మద్దూరి హుస్సేనయ్య కు తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం రాజుపాలెం మండలం వెలవలి గ్రామానికి చెందిన హుస్సేనయ్య, బాలనాగయ్య అనే ఇరువురు ఎక్సెల్ స్కూటర్లో మైదుకూరు పశువుల సంతకు బయలుదేరి వెళుతుండగా, క్రీస్తు రాజపురం వద్ద జాతీయ రహదారిలో స్కూటర్ ను ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ఇరువురికి గాయాలు అయ్యాయన్నారు. వెంటనే స్థానికులు అంబులెన్స్ ద్వారా వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలనాగయ్య అనే వ్యక్తి మృతి చెందారని ఆయన తెలిపారు. హుస్సేనయ్యకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు.

# పార్నపల్లి గ్రామంలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమములో భాగంగా తెలుగుదేశం సీనియర్ నాయకుడు ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో పార్నపల్లి ఎస్సీ కాలనీలో ధనుంజయ నాయుడు ఇంటింటికి తిరిగి ఈ కూటమి పాలనలో ప్రతి ఇంటికి రెండు గ్యాస్ సిలిండర్లు అందాయా లేదా మీ పిల్లలకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం లబ్ధి పొందారా లేదా 60 సంవత్సరాలు పైబడిన ఉన్నవారికి పెన్షన్ వస్తుందా లేదా అని ఆరా తీశారు వచ్చే నెల 15 తారీకు నుండి మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం మన ప్రభుత్వం కల్పిస్తుందని వారికి వివరించారు. మన గ్రామంలో ఎవరికి ఏ సమస్య ఉన్న నేను పరిష్కరిస్తానని వారికి ధీమాగా హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్ళి వారికి కరపత్రాలు అందించామని టిడిపి నాయకుడు ధనుంజయనాయుడు అన్నారు. సీనియర్ టిడిపి నాయకులు ధనుంజయ నాయుడు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.